వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ

వేముల మంజులమ్మ చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న మంత్రి మహేందర్ రెడ్డి తదితరులు

షాబాద్, అక్టోబర్ 16: మాతృ వియోగానికి గురైన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబానికి సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా వేల్పూరుకు వెళ్లిన మంత్రి మాజీ శాసన మండలి సభ్యులు జీ వీ గౌడ్, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్‌తో కలిసి ప్రశాంత్‌రెడ్డి తల్లి వేముల మంజులమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షేమ పథకాలే మరోసారి గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి ఎంతో ముందుచూపుతో ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో లోని పథకాలే పార్టీని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపిస్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 12వ వార్డు ఇందిరానగర్ కాలనీకి చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను ఢీకొట్టే సత్తా రాష్ట్రంలో ఏ పార్టీకి లేదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్ మరోసారి తిరుగులేని మెజార్టీతో గెలుపొందటం ఖాయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోహన్‌నాయక్, నాయకులు జెర్కోని రాజు, ఆకుల సురేశ్, శంకర్‌నాయక్, త్రిలోక్, దాందాస్, దయాచారి తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- హామీలను అమలు చేసి చూపించాం
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మతిరుగుతున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలో సోమవారం నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ్యానిఫెస్టోతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో కొట్టుకుపోయాయన్నారు. రైతుబంధు రూ.16 వేలు, ఆసరా పింఛన్ రూ.5016, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రూ.400లకే గ్యాస్ సిలిండర్, జర్నలిస్టులకు వైద్య బీమా, ఉద్యోగులకు పెన్షన్ స్కీమ్ కమిటీ, పేద మహిళలకు నెలకు రూ.3 వేలతో పేద ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికి టికెట్ కేటాయించాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. బీజేపీలో టికెట్ ఎవరికివ్వాలో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. గతంలో మాదిరిగా ఈ సారి కూడా బీఆర్ఎస్‌కు మండలం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఏర్పాటు చేసుకున్న 59 బూత్‌ల కన్వీనర్లు, కో-కన్వీనర్లు, బూత్ సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, ఇందిర, హబీబుద్దీన్, సంతోష, కృష్ణ. ఎంపీటీసీ రవికిరణ్‌రెడ్డి, ఇస్రత్‌బేగం, పార్టీ ప్రధాన కార్యదర్శి బాషా, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, శశికళ, నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేశ్, శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు బిలకంటి శేఖర్‌రెడ్డి, జక్క రాంరెడ్డి, యాదయ్యగౌడ్, మహ్మద్ ఖాజా, గోపాల్, శివ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఫామ్‌తో వచ్చిన .. గెలిచి తీరుతా

తుర్కయాంజాల్ : ఇబ్రహీంపట్నం గడ్డ రాజకీయంగా చైతన్యం ఉన్న గడ్డ అని, ఇక్కడి ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ బూత్ కన్వీనర్‌ల సమావేశం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని జేఎంఆర్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటికే రూ.2931 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ప్రకటించిన సంక్షేమ పథకాలే కాకుండా అనేక పథకాలను ప్రజలకు అందించారని అన్నారు. మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయగల సత్తా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని, అలాంటి నాయకుడే తిరిగి ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. బీ ఫామ్‌తో వచ్చానని, గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కా రాంరెడ్డి, ఆదిబట్ల మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు గోపాల్ గౌడ్, నాయకులు జంగయ్య, మహేందర్, కృష్ణంరాజు, సుధాకర్, రసూల్, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి గెలిపించండి.. మరింత అభివృద్ధి

- సీఎం కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, అక్టోబర్ 16 : నియోజకవర్గంలో ఇప్పటికే వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేశానని, మరింత అభివృద్ధి చేయడానికి మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామానికి హాజరైన ఎమ్మెల్యేకు మహిళలు హారతి ఇచ్చి, పూలు చల్లి బ్రహ్మరథం పట్టారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్మాస్‌పల్లి, గాన్గుమార్ల గ్రామ పంచాయతీల్లో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే అంశాలే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళ్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అయ్యి దిమ్మతిరిగి పోయిందన్నారు. రాష్ట్రాన్ని 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని బీజేపీ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. అనంతరం మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు రావడంతో ఎప్పుడు గ్రామాలు, తండాలకు రాని, ప్రజలను పట్టించుకోని నేతలు ఓట్ల కోసం వెంపర్లాడుతున్నారని విమర్శించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే జైపాల్‌యాదవ్‌కు మద్దతు పలకాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ గెలుపును ఆపలేరని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు వెంకటేశ్, అనురాధ, విజితారెడ్డి, ఎంపీపీ నిర్మల, వైస్ ఎంపీపీలు ఆనంద్, అనంతరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షులు అర్జున్‌రావు, నారాయణ, వీరయ్య, లాయక్‌అలీ, రమేశ్‌నాయక్, నర్సింహ, సర్పంచ్‌లు కృష్ణయ్యయాదవ్, రవీందర్‌రెడ్డి, తులసీరాంనాయక్, యాదయ్య, భారతమ్మ, సులోచన, లోకేశ్, నాగమణి, పూజ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీసీపీ సీహెచ్ శ్రీనివాస్‌రావు

ఆదిబట్ల, అక్టోబర్ 16 : సీసీ కెమెరాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టగా ఉంటాయని మహేశ్వరం డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గేటు సమీపంలో హాస్టల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11 కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కె శ్రీనివాస్‌రావు, సీఐ గోవిందర్‌రెడ్డి, ఎస్ఐ మారయ్య, సిబ్బంది కోటేశ్వర్ రావు, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు, అక్టోబర్ 16 : మండల పరిధిలోని సింగపల్లి గ్రామానికి చెందిన బొడిగెల సైదులు ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు సోమవారం మృతుడి సైదులు కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ శానమోని సత్యం, నాయకులు తానేశ్, వెంకటేశ్, శేఖర్, రవి, నాగేశ్, మణి, శ్రీశైలం, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962